**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది : 09.11.2017.**

# <u>బ్యాగుల్లో నగదు దొంగిలించే ముగ్గురు నిందితులు అరెస్ట్</u>

## *ఐదు కేసుల్లో రూ. 75 వేల నగదు స్వాధీనం*

నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు ది.09.11.17న ఎన్.టి.ఆర్. సర్కిల్ వద్ద అనుమానాస్పదంగా తచ్చాడుతున్న ముగ్గురు వ్యక్తులను గమనించి వారిని అదుపులోకి తీసుకుని విచారించగా ముగ్గురు వ్యక్తులు కలసి బ్యాగుల్లో నగదు పర్సులను దొంగిలించినట్లు వెల్లడైంది. ఈ నేపథ్యంలో వీరిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ.75 వేల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ముగ్గురు నిందితులు కలసి బస్సుల్లో మరియు ఆటోల్లో సాధరణ ప్రయాణీకుల్లా ప్రయాణిస్తూ, తోటి ప్రయాణీకుల బ్యాగుల్లో నగదు పర్సులను చాకచక్యంగా దొంగిలించి అక్కడి నుండి జారుకుంటారు. ఈ విధంగా సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో 3 నేరాలు మరియు గవర్నరుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో 2 నేరాలు మొత్తం 5 నేరాలకు పాల్పడ్డారు.

కర్నూలు జిల్లా డోన్ మండలం, చిగురుమానుపేట ప్రాంతానికి చెందిన ఎరుకుల దాసు రమేష్ (31), మేకల శ్రీను (34) మరియు ఎరుకల దాసు సంతోష్ (19) ముగ్గురు సమీప బంధువులు. దొంగతనాలను వృత్తిగా ఎంచుకున్న ముగ్గురు నిందితులు గతంలో కర్నూలు జిల్లాలో జేబు దొంగతనాలు మరియు బ్యాగుల్లో నగదు పర్సుల దొంగతనాలకు పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో ముగ్గురు కలసి తరుచూ విజయవాడ వచ్చి దొంగతనాలకు పాల్పడి తిరిగి కర్నూలు చేరుకునే వారు. ముగ్గురు నిందితులు కలసి బస్సులు మరియు ఆటోల్లో ప్రయాణించే సమయంలో లేదా రద్దీ ప్రదేశాల్లో వీరి ప్రక్కనున్న వ్యక్తులు ఆదమరచి ఉన్న సమయాన్ని ఆసరాగా తీసుకుని వారి బ్యాగుల్లో పెట్టుకునే నగదు పర్సులను చాకచక్యంగా దొంగిలించి, దొంగతనానికి గురైనట్లు బాధితులు తేరుకునే లోపు అక్కడి నుండి జారుకునేవారు.

ఈ క్రమంలో ది.16.4.17న ఆంధ్రహాస్పటల్ సెల్లార్ నందు ఒక మహిళ వద్ద నగదు పర్సును, ది.27.6.17 ఏలూరురోడ్డులో ఆటోలో ప్రయాణం చేసే ఒక మహిళ బ్యాగులో నగదు పర్సును, 23.10.17న ఏలూరు రోడ్డులో ఆటోలో ప్రయాణిస్తున్న ఒక మహిళ వద్ద నగదు పర్సును, ది.15.7.17న బీసెంట్ రోడ్డులో నడుచుకుంటూ వెళుతున్న ఒక మహిళ చేతి కర్రల సంచిలో ఉన్న నగదు పర్సును మరియు ది.5.8.17న బీసెంట్‌రోడ్డు సూపర్ మార్కెట్ వద్ద నడుచుకుంటూ వెళుతున్న ఒక మహిళ కర్రల సంచిలో ఉన్న నగదు పర్సును దొంగిలించారు.

-- xx --